

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

రంగారెడ్డి

శుక్రవారం | నవంబర్ 10 2023 | www.navatelangana.com



ఇబ్రహీంపట్నం రణరంగం







ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నామినేషన్ల ర్యాలీలు రణరంగమైంది. యుద్ధ వాతావరణం తలపించింది. ఇరువర్గాల నుంచి రాళ్ల వర్షం కురిసింది. రాళ్లదాటికి వందల మంది గాయాల పాలయ్యారు. పదిమంది పోలీసులు గాయపడ్డారు. పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఊహించని రాళ్ల వర్షంతో పోలీసులు అవాక్కయ్యారు. ఇరువర్గాలను శాంతింపజేసేందుకు చేసిన ప్రయత్నం పోలీసులకు సాధ్యం పడలేదు. దాంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పోలీసులు తమ లాఠీలకు పని చెప్పారు. ఈ క్రమంలో ఎదురెదురుగా వస్తున్న ఇరు పార్టీల అభ్యర్థులు తమ వాహనాలను దిగి వెళ్లిపోయారు. అయినా పరిస్థితి అదుపులోకి రాలేదు. పలు దఫాలుగా పోలీసులు ఇరు వర్గాలపై లాఠీలు ఝులిపించి చెదరగొట్టారు. అయినా కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. గంట సేపు రాళ్ల వర్షం కురుస్తూనే ఉంది. సుమారు వందమంది వరకు ఇరు వర్గాల కార్యకర్తలు గాయాలపాలయ్యారు. వారందరినీ ఆస్పత్రులకు తరలించారు. రాచకొండ పోలీసు అడిషనల్ కమిషనర్ దగ్గరుండి పరిస్థితి చక్కదిద్దారు. గాయాలపాలైన పోలీసులను రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్ పరామర్శించారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

14లో...





- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాళ్లదాడి
- 100 మంది వరకు ఇరు వర్గాల కార్యకర్తలకు తీవ్ర గాయాలు
- ఎల్‌బీనగర్ డీసీపీ సహా 10 మంది పోలీసులకు గాయాలు
- ఎమ్మెల్యే గన్‌మెన్‌కు రాళ్ల దెబ్బలు
- ఊహించని పరిణామాలతో పోలీసులు ఉక్కిరిబిక్కిరి
- ఇరు పార్టీల ర్యాలీలు ఎదురు పడటంలో ఉద్రిక్తత
- పలు దఫాలుగా లాఠీలు ఝులిపించిన పోలీసులు
- ప్రచార రథాలను దిగి పోయిన ఇరు పార్టీల అభ్యర్థులు
- పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసం
- ప్రయాణికులకు తప్పని రాళ్ల గాయాలు
- గాయాలైన వారిని ఆస్పత్రులకు తరలింపు
- గాయపడిన పోలీసు సిబ్బందిని పరామర్శించిన రాచకొండ సీపీ

కేంద్ర ఎన్నికల పరిశీలకులకు స్వాగతం

- రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి భారతి హొలీకేరీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకుల ను భారత ఎన్నికల కమిషన్, రంగారెడ్డి జి ల్లాకు నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ తెలిపా రు. గురువారం జిల్లాకు చేరుకున్న 49- ఎల్బీనగర్, 50- మహేశ్వరం నియోజకవ ర్గాలకు సంబంధించి సాధారణ పరిశీలకులు రామ్‌కుమార్‌కు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.

నరేందర్‌రెడ్డిని గెలిపించండి..

కేసీఆర్ కాళ్లు మొక్కైనా ప్రమోషన్ ఇప్పిస్తా..

- జనంలో ఉండే ఎమ్మెల్యే కావాలా జైలుకు వెళ్లే ఎమ్మెల్యే కావాలా..?
- రెండేండ్లలో కృష్ణ నీళ్లు అందిస్తాం
- మద్దూర్‌ను మున్సిపాలిటీ, కొడంగల్ రెవెన్యూ డివిజన్ చేస్తాం..
- నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాది
- కొడంగల్ సభలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్
- బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పట్నం నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డిని మరో



సారి గెలిపిస్తే సీఎం కేసీఆర్ కాళ్లు పట్టుకోనైనా నరేందర్‌రెడ్డికి ప్రమోషన్ ఇప్పిస్తానని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. జనంలో ఉండే ఎమ్మెల్యే కావాలో జైలుకు వెళ్లే ఎమ్మెల్యే కావాలో ప్రజలు తేల్చుకోవాల న్నారు. కొడంగల్ అభివృద్ధి బాధ్యత తనదని స్పష్టం చేశారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి

మిగతా 2లో...

ఊపందుకున్న నామినేషన్లు

- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో భారీగా దరఖాస్తులు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తులు
- నేటితో ముగియనున్న గడువు
- మధ్యాహ్నం 3గంటల వరకు సమయం
- నేడు మహేశ్వరంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి నామినేషన్

2లో...



బీజేపీకి రాజీనామా చేస్తున్న..



- కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రాజకీయాలకు పనికిరారు
- తాండూర్‌లో త్రిముఖ పోటీ ఉంకూడదని ఎన్నికకు దూరం
- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి 15ఏండ్లు సేవలు చేయించుకుని బయటకు పంపిండు..
- కాంగ్రెస్‌లో చేరి కార్యకర్తగా పనిచేస్తా
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ మురళీకృష్ణగౌడ్

3లో...

విద్యార్థులు చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి

- న్యాయమూర్తి రాజ్ కిరణ్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

విద్యార్థులకు చట్టాల పైన కనీస అవగాహన కలిగి ఉండాలని న్యాయ మూర్తి రాజ్‌కిరణ్ అన్నారు. రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును బుద్వేల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి హాజరై మాట్లాడారు.. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని తెలిపారు. బాలికలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత పదవులను అధిరోహించాలని సూచించారు. పోస్కో చట్టం పైన అవగాహన కల్పించారు. బాలికలను ఎవరైనా ఇబ్బందిపెడితే తల్లి,తండ్రులకు పోలీసులకు వెంటనే తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణగౌడ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రూప్నిరాణి, లీగల్ ఎయిడ్ సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, రాజేంద్రనగర్ ఠాణా ఎస్సైలు భానుప్రకాశ్, మౌనిక, కోర్టు సిబ్బంది నరేష్ గౌడ్, యాదగిరి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సొంత గూటికి ఎంపీటీసీ తొంట గౌతమిఅశోక్



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని నర్కూడ ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్ బీజేపీని వీడి సొంతగూటికి చేరారు. శంషాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో ఆమె మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ అలయన్స్‌లో భాగంగా ఎంపీటీసీ ఎన్నికల్లో నర్కూడలో ఎంపీటీసీగా ఘన విజయం సాధించారు. అనంతరం జరిగిన రాజకీయ పరిస్థితుల కారణంగా ఆమె బీజేపీలో చేరారు. అయితే కొంతకాలం అందులో పని చేసిన ఆమె అనివార్యంగా తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె గురువారం శంషాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఒకే పార్టీ లో దళిత సామాజిక వర్గం చెందిన ఇద్దరు సర్పంచ్ పోటీదారులు ఉండడం వలన రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

ఊపందుకున్న నామినేషన్లు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గురువారం ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వికారాబాద్ జిల్లాలో 37 మంది నామినేషన్లు వేశారు. తాండూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పైలెట్ రోహిత్‌రెడ్డి, కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ వేశారు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 13 మంది 19 నామినేషన్లు వేశారు. బీఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్ వేశారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ నామినేషన్ వేశారు. రాజేంద్రనగర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకాశ్‌గౌడ్ నామినేషన్ వేశారు. చేవెళ్లలో 13 మంది నామినేషన్లు వేశారు. బీఆర్ఎస్ నుంచి కాలే యాదయ్య, బీజేపీ నుంచి రత్నం నామినేషన్ వేశారు. మహేశ్వరంలో 18 నామినేషన్లు వేశారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి తరఫున ఆ పార్టీ నాయకులు నామినేషన్ వేశారు. షాద్‌నగర్‌లో 10నామినేషన్లు వేశారు.

నేడు మంత్రి నామినేషన్

నేడు మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి సబితాఇంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఆమె తరఫున పార్టీ నాయకులు నామినేషన్ వేశారు. అయితే ఆమె మరో సెట్ నామినేషన్‌ను శుక్రవారం వేయనున్నారు. మహేశ్వరంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని పార్టీ నాయకులు కోరారు.

నరేందర్‌రెడ్డిని గెలిపించండి.. కేసీఆర్ కాళ్లు మొక్కైనా ప్రమోషన్ ఇప్పిస్తా..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యఅతిథిగా మంత్రి కేటీఆర్ రావాల్సి ఉండగా ఆయన రావడం ఆలస్యం కావడంతో భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డితో ఎమ్మెల్యే అభ్యర్థిగా పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్‌కు అందించారు. అనంతరం బండల ఎల్లమ్మ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో ప్రారంభం నుండి చివరి వరకు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు చేశారు. యువకుల డ్యాన్సులు చూసి మంత్రి కేటీఆర్ ఉత్సాహంగా టవాలు తిప్పుతూ యువకులను ప్రోత్స హించారు. అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అంబేద్కర్ చౌరస్తాలో రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి, భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి కేటీఆర్ మాట్లాడారు.. పట్నం నరేందర్ రెడ్డిని మరోసారి కొడంగల్ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రమోషన్ పక్కాగా ఇపిస్తామన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ప్రజలను చూసి 15వ తేదీన ఎమ్మెల్యే అభ్యర్థిగా రేవంత్ రెడ్డి మరల ఎందుకు ఓడిపోవాలని విత్ డ్రా తీసుకున్న తీసుకుంటాడన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పేదలను కడుపులో పెట్టుకొని చూసుకుంటూనే మరోవైపు భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కర్నాటకలోకరెంటు లేక వరి పంట ఎండిపోవడంతో సబ్ స్టేషన్‌లకు మొసళ్లను తీసుకువెళ్లే పరిస్థితి చూశామన్నారు. కొడంగల్ పేరును



జాతీయంగా, అంతర్జాతీయంగా నాశనం చేసిందే రేవంత్‌రెడ్డి అన్నారు. 50 లక్షల రూపాయలతోని అడ్డంగా దొరికిన దొంగ 420 రేవంత్ రెడ్డి ఆరోపించారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కొడంగల్‌లో తనపై పోటీ చేయాలని అంటుంటే తెగ బలిసిన కోడి చికెన్ సెంటర్ ముందు పోయి తొడగొట్టినట్టు ఉందన్నారు. రేవంత్ రెడ్డికి కేసీఆర్ అవసరం లేదని నరేందర్‌రెడ్డి సరిపోతుందన్నారు. రంగారెడ్డి ప్రాజెక్టులో మొట్టమొదటి లిఫ్టు కొల్లాపూర్‌లో ప్రారంభించారన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి రాబోయే రెండేండ్లలో కృష్ణ జలాలు తీసుకొచ్చి లక్ష 25వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. కొడంగల్‌కు డిగ్రీ కళాశాల, దౌల్తాబాద్‌కు జూనియర్ కళాశాల తీసుకువచ్చిందే నరేందర్‌రెడ్డి అన్నారు. కొడంగల్, కోస్గిలలో 50 పడకల ఆస్పత్రులను ఏర్పా టు చేసినట్టు తెలిపారు. రేవంత్ రెడ్డి స్థాయికి మించి ఆలోచించుకొని పిచ్చోడయ్యాడన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. మద్దూర్‌ను మున్సిపల్ చేయాలని, కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని, నరేందర్‌రెడ్డి కోరగా కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. 100 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బొంరాస్ పేట మండలంలో జూనియర్ కళాశాల, నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కోటి రూపాయలతో నలుగురు సర్పంచులను కొనాలని చూసిన రేవంత్ రెడ్డిని డబ్బులతో పోలీసులకు పట్టించిన సర్పంచ్ నరసింహను అభినందించారు. ఎమ్మెల్యేలు అమ్ముడు పోతున్న రోజుల్లో 'రేవంత్‌రెడ్డి.. నువ్వు కొడంగల్‌కు పనికిరావు' అని చెప్పి పోలీసులకు పట్టించడం గొప్ప విషయం అన్నారు. పట్నం నరేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి చేసిందేమీ లేదన్నారు. తన హయంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో గురునాథ్‌రెడ్డిని విమర్శించిన రేవంత్.. మళ్లీ ఆయన ఇంటికి ఎలా వెళ్లాడని ప్రశ్నించాడు. తనను మరోసారి గెలిపిస్తే సీఎం కేసీఆర్ నాయకత్వంలో కొడంగల్‌ను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజల ఆశీర్వాదంతో నాలుగోసారి లక్ష మెజారిటీతో గెలుస్తా

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వరసగా మూడుసార్లు గెలుపొందానని, ఈసారి లక్ష మెజార్టీతో నాలుగవసారి అసెంబ్లీలో అడుగు పెడతానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం కాటేదాన్‌లోని బంగారు మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొదటి సెట్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. తను ప్రజల మనిషిని, ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, తనపై ఎంతో నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు వరుసగా మూడుసార్లు గెలిపించారని తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించానని అన్నారు. నాలుగోసారి కూడా ప్రజలు నన్ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి ఒక్క బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందన్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మైనారిటీలంతా బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని అన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మైనార్టీలకు అత్యధికంగా షాది



ముబారక్ చెక్కులను మన నియోజకవర్గంలో ఇచ్చినట్టు తెలిపారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఈసారి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. శుక్రవారం భారీ ర్యాలీతో రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన, ప్రేమ్ గౌడ్, వెంకటేష్, జయ ప్రకాష్, సోమ శ్రీనివాస్ గుప్తా, పడమటి శ్రీధర్ రెడ్డి ,జీవన్ దాస్, బుచ్చయ్య, లక్ష్మయ్య గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా జగదీశ్వర్ గౌడ్ నామినేషన్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా జగదీశ్వర్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ముందుగా నల్లగండ్ల మల్లన్న టెంపుల్, హైదర్ నగర్ మైసమ్మ ఆలయాలతో పాటు దర్గా, లింగంపల్లి లోని తుల్జా భవానీ ఆల యంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని స్పష్టం చేశారు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. హైదర్‌నగర్ నుంచి మియాపూర్, చందానగర్, లింగంపల్లిలో ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితజగదీశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, హైదరనగర్ మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే విజయం

- శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే విజయం అని ఆ పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి. బ్లాక్‌గల హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ హమీద్ పటేల్‌తో కలిసి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, ప్రేమ్ నగర్ బి బ్లాక్, మార్తాండ్ నగర్, హనీఫ్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో



ఉందని, సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందని చెప్పారు. తనను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా చేస్తున్నా..

- కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తా
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి 15 ఏండ్లుగా సేవలు చేయించుకుని కుక్కను చేసి బయటకు పంపారు
- కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాలకు పనికిరారు
- ఎమ్మెల్యేపై బీజేపీ అధిష్టానం చర్యలు తీసుకోకపోవడం దారుణం
- తాండూరులో త్రిముఖ పోటీ ఉండకూడదని దూరంగా ఉన్న
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్



నవతెలంగాణ-తాండూరు

తాండూరులో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి రాజకీయ భవిష్యత్‌ను నిర్మించేందుకు 15 ఏండ్లుగా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని నిరంతరాయంగా పనిచేసి యంగ్ లీడర్స్ ఏర్పాటుతో తాండూరు రాజకీయాల్లో మార్పు తీసుకురావడంతో రోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేను చేసినట్టు వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ అన్నారు. గురువారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఆయన గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఢిల్లీ అధిష్టానం, రాష్ట్ర నాయకులపై ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేసిన ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ కమలం పార్టీకి గుడ్ బై చెబుతున్నట్టు ప్రకటించారు. బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బీజేపీకీ రాజీనామా చేస్తూ కాంగ్రెస్‌లో చేరేందుకు కారణాలను తెలియజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాలకు పనికిరాడని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బీజేపీపై, అగ్ర నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పార్టీని వీడడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గెలిచిన తరువాత తనను దెబ్బతీసేందుకు కుట్రలు చేసి దూరం చేశారన్నారు.

తనకు ఎమ్మెల్యే పైన రోహిత్ రెడ్డి అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. వ్యాపారాలతో పాటు తనపై, తన ఇంటిపై దాడులు చేయించారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మెన్ మనోహర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు తెలిపారు. త్వరలోనే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుని, తనకు రాజకీయ గురువు అయిన తన తండ్రితో కాంగ్రెస్ కండువా వేసుకుంటానని తెలిపారు. తాండూరులో కాంగ్రెస్ తెలుగు కోసం కషి చేస్తామన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-తాండూరు

అభివృద్ధి చూసే బీఆర్ఎస్‌లోకి పలువురు భారీగా చేరుతున్నట్టు ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ కరన్‌కోట్ గ్రామానికి చెందిన యువ నాయకులు బోయ అశోక్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లోకి చేరారు. వారందరికీ గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. తాండూర్‌లో బీఆర్ఎస్‌లో చేరికల ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. ఈ చేరికల నిదర్శనంతోనే కాంగ్రెస్ ఖాళీ అవుతుందన్నారు. తాండూరులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బంఫర్ మెజారిటీ ఖాయమని ఎంపీ రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపూజ

నవతెలంగాణ-శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మండలంలోని ఇంద్రారెడ్డినగర్ కాలనీలో అయ్యప్ప సేవా సమితి ఆలయంలో గురువారం అయ్యప్ప గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వి. తిరుపతి గురుస్వామి, బి. చెన్నయ్య గురుస్వామి, సిహెచ్. కుమార్ గురుస్వామి, జే. గోపాల్ నాయక్ గురుస్వామి, ఎం.ఆనంద్ గురు స్వామి, జెపి. శ్రీను గురు స్వామి, సిహెచ్ రవి గురుస్వామి, హనుమంతు గురుస్వామి ఉన్నారు.

మహేశ్వరంలో బీసీవై జెండా ఎగురవేస్తాం

బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ యాదవ్



నవతెలంగాణ-మహేశ్వరం

బీసీవై మహేశ్వరం నియోజకవర్గంలో బీసీవై (భారత చైతన్య యువజన పార్టీ) జెండా ఎగరడం ఖాయమని బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం సురేష్ యాదవ్ అన్నారు. గురువారం సురేష్ యాదవ్ తన అనుచరులతో ర్యాలీగా బయలుదేరి మహేశ్వరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీసీవై నాయకులు శ్రీశైలం యాదవ్‌తో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం సురేష్ యాదవ్ మాట్లాడుతూ హైదారాబాద్‌కు కూతవేట దూరంలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడదూరంలో ఉంద న్నారు. నియోజకవర్గంలో ఉన్న బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలకు బీసీవై పార్టీ అండగా నిలుస్తుందన్నారు. స్థానికంగా ఉన్న తనకు మహేశ్వరం నియోజకవర్గంలోని బహుజనులు ఏకమై బీసీవై పార్టీ చెరకు రైతు గుర్తు గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవై నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సబితమ్మ నామినేషన్

- కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలి
- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మ నేడు నామినేషన్ కార్యక్రమం ఉన్నందున, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కందుకూరు మండల లేమూరు గ్రామంలో సబితమ్మ గెలవాలని గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారనీ, మరోసారి ఆమెను గెలిపించాలన్నారు. పదోవ తేదీన బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ నామినేషన్ దాఖలు చేయనున్నారని గ్రామాలలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సహకరించాలని కోరారు. భారీగా బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యడ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనత్ రెడ్డి, సర్పంచ్ జంగిలి పరంజ్యోతి, ఎంపీటీసీ మంచాల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సూరసాని శ్రీకాంత్ రెడ్డి, సభవత్ లచ్చనాయక్, ఎంపీటీసీ సూరసాని రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా అధ్యక్షులు బొక్క దీక్షిత్ రెడ్డి, కాకి రవీందర్, మాజీ సర్పంచ్ ఢిల్లీ గణేష్, గ్రామ ఇన్‌చార్జి వడ్డేపల్లి రేవంత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సూరసాని శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో దామోదర్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో దామోదర్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకర్‌పల్లి, టంగుటూరు, ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్ర సూపర్‌వైజర్లు బాధ్యత ఇతర అధికారుల బాధ్యత గురించి వివరించినట్టు తెలిపారు. వైద్యాధికారులు రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వాస్పత్రిలో కాన్పుల సంఖ్యను పెంచే విధంగా చూడా లన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రేవతి, సిహెచ్‌ఓ గోపాల్ రెడ్డి, సిహెచ్‌ఓ సంతోష, ఏంఎల్ హెచ్‌పిలు పాలిటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ , సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు సుమారు 100 మంది పాల్గొన్నారు.

11న మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఈనెల 11న మాదిగ మాదిగ ఉపకులాల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న పరేడ్ మైదానంలో జరిగే మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ, మాదిగ ఉపకులాల రాజకీయ పార్టీలకతీతంగా ప్రజాస్వామ్య వాదులు విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

5

కాంగ్రెస్, బీజేపీ నుంచి భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు





నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో గురువారం బీజేపీ మాజీ కౌన్సిలర్ బి.సురేష్, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో గురువారం చేరారు. తాండూరు అభివృద్ధి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లె రోహిత్‌రెడ్డితోనే సాధ్యమైందన్నారు.ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కే తమ మద్దతు వారు తెలిపారు. తాండూరు పట్టణానికి చెందిన బీజేపీ మాజీ కౌన్సిలర్ బొప్పి సురేష్ కాంగ్రెస్ నాయకుడు శివ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | నవంబర్ 10 2023 | www.navatelangana.com

నేడు నామినేషన్లకు చివరి రోజు

- మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశం
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం.శ్రీనివాసరావు



నవతెలంగాణ-తాండూరు

సాధారణ ఎన్నికలు-2023, తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నామినేషన్ వేయదల్చుకున్న అభ్యర్థులు శుక్రవారం10వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసుకోవాలని తాండూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామి షన్ దాఖలు చేసుకునే వారు మధ్యాహ్నం మూడు గంటల చేసుకోవాలనీ, సమయం దాటిన తర్వాత నామినేషన్లు స్వీకరించమని ఆయన తెలిపారు. నిర్ణీత సమయంలోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన వారి నామినేషన్ పత్రాలు మాత్రమే స్వీకరింస్తామని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో నామినేషన్లు స్వీకరిస్తున్నామనీ, కావున అభ్యర్థులందరూ ఈ నియమాలు దృష్టిలో పెట్టుకుని, నామినేషన్ చేసుకునేందుకు సకాలంలో కార్యాలయానికి రావాలని సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనుయాదవ్



నవతెలంగాణ-మంచాల

టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీనుయాదవ్ తన అనుచరుల తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం శ్రీనుయాదవ్ మాట్లాడుతూ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీనుయాదవ్ తన అనుచరులు 30 మందితో బీఆర్ఎస్‌లో చేరినట్టు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో గొరెంకల వినయ్, వర్షం నరేష్, సీత కుమార్, బోయ రాకేష్, సీత అభిషేక్, జెనిగ వంశీ, ఎండీ మసూద్, ఆవుల నవీన్, మధు, నౌసు వినోద్ చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతక్రింది చక్రపాణి, మాజీ ఎంపీపీ మంకు ఇందిరా, బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రశాంత్ యాదవ్, నాయకులు వట్టి మల్లేష్, రాజేష్ యాదవ్, శ్రీనివాస్, చెక్క యాదయ్య, మల్లేష్, జెనిగ శ్రీశైలం,అజయ్‌గౌడ్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతోందని రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం శంకర్‌పల్లి మండలంలోని పిల్లిగుండ్ల, గోపులారం, ఇరుకుంటతండా, కాకర్లగుట్టతండాలో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీంభారత్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, వై. ప్రకాష్‌గుప్తా, ఏనుగు రవీందర్ రెడ్డి, యాదయ్యగౌడ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, నాయకులు ప్రశాంత్, కొండ పెంటయ్య, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు కిష్టయ్య, కొండకల్ పెంటయ్య, బలవంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, కౌన్సిలర్ రాములు, మహాలింగాపురం ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాలే యాదయ్య గురువారం చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నందున శంకర్‌పల్లి మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యాకర్తలు భారీగా తరలివెళ్లారు.

నవతెలంగాణ-శంకర్‌పల్లి



మూడోసారి సీఎం కేసీఆర్ గెలవడం తథ్యం



- మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

రాష్ట్రంలో మూడోసారి సీఎం కేసీఆర్, చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య గెలుపు తథ్యం అని రాష్ట్ర మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్లలోని షాబాద్ చౌరస్తా నుంచి పటాకుల మోతలు, డప్పు చప్పు లతో భారీగా ర్యాలీతో నామినేషన్ వేయడానికి ప్రచార రథంపై వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతోందనీ, మూడవసారి కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలవబోతున్నారని తెలిపారు. చేవెళ్ల నుంచి యాదయ్య మూడోసారిగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. మరోసారి యాదయ్యను మీ బిడ్డగా కడుపులో పెట్టుకొని భారీ మెజారిటీతో గెలిపించాలని చేవెళ్ల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పౌరుశాల గడ్డ చేవెళ్ల పౌరుషం దెబ్బకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు గలంతు కావడం ఖాయమన్నారు. భారీ మెజార్టీతో మరోసారి యాదన్నను గెలిచుకుందాం అని చేవెళ్ల ప్రజలకు పిలుపనిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ... 150 చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి చేవెళ్లలో ఇలాంటి వ్యక్తికే ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిందంటే ఎంతవరకూ దిగజారిందో ప్రజలు గమనించాలన్నారు. ప్రజల కోసం కేసులు ఉంటే ఓకే..కానీ మనుషులను చంపిన కేసులు.. పరారిలో ఉన్న వ్యక్తి పేరు పైన 30 కేసులు ఉన్నాయాని వాళ్లే చెబుతుండటం గమనార్హం. మరికొన్ని రోజుల్లో ఎవరు ఎలాంటి వాళ్ళో చేవెళ్ల ప్రజలకు తెలుస్తుందన్నారు. మతతత్వ పార్టీలకు అవకాశం ఇవ్వకుండా ఊసరవెల్లిలా పార్టీలు మరే నాయకులకు ఓటు వేస్తే చేవెళ్ల అగమైతదని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీ తరపున పోటీ చేస్తున్నడు పూటకో పార్టీ మారేవాళ్లు అభివృద్ధి ఏం చేస్తారని విమర్శించారు. ఇప్పుడు చేవెళ్ల ప్రజలు మరోసారి ఆయనకు వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలందరూ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేసి, మరోసారితనను భారీ మెజార్టీతో గెలిపించాలని కాలె యాదయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో ముద్దెంగూడ, సంకేపల్లిగూడలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన్ భీంభారత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం పామెన భీంభారత్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్లుగా అధికార అహంకరంతో విర్రవీగే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదనీ, ఇక కాంగ్రెస్ శకం ఆరంభం కాబోతుందన్నారు. ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల్లో చేయి గురుకు ఓటేసి, పామెన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు యాదయ్య, చంద్రయ్య, గౌరీశ్వర్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

ఈరోజు ఇక్కడ... మరునాడు అక్కడ..

- తారు మారవుతున్న నాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-కందుకూరు

ఈ రోజు ఈ పార్టీలో, మరునాడు వేరే పార్టీ లో ఇలా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీల్లో జంప్ అవుతున్నారు. ఎవరికి ఎవరు ఓట్లు వేస్తారో తెలియని పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ఈ రోజు ఒక పార్టీ కండువా, మరో రోజు వేరే పార్టీ కండువా కప్పు కొని అటు ఇటూ వెళ్లుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఐదు లక్షల 17వేల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లు ఎక్కువ మంది ఉన్నారు. ఉదయం నుంచి ఒక పార్టీలో ప్రచారం, సాయంత్రం వేళ్లలో మరొక పార్టీలో ప్రచారం జోరుగా సాగుతున్నాయి. అయితే ఎవరిన్నీ ఎవ్వరని నమ్మాలో తెలియడం లేదు. దీంతో రాజకీయ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు వైన్ షాపులో కిటకిటలాడుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా కొద్దీ.. కప్పదాట్లు ఎక్కువ అయ్యాయి .రాత్రి రాత్రికే పార్టీ ఫిరాయింపులు పెరుగుతున్నాయి. ఒకవైపు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒక పార్టీలో చేరుతుంటే, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మరో పార్టీలో చేరుతున్నారు. అయితే రాజకీయ పార్టీలు ఎత్తుకు పైఎత్తు వేస్తున్నారు. గ్రామాల్లో ప్రచారాలు జోరుగా చేస్తున్నారు. తమ పార్టీకి ఓటు వేయాలని తమ పార్టీకీ ఓటు వేయాలని వేడుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ పార్టీల ప్రచారాలు జోరు అందుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్, బీజేపీ అభ్యర్థి అందాలే శ్రీరామ్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. నేడు బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ నామినేషన్ వేయనున్నట్టు ఆయా పార్టీల నాయకులు తెలిపారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలకు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామానికి చెందిన భవాన భవాని శివకుమార్, భవాని రాజు, భవాని దాసు మీరు ముగ్గురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభరత్ సమక్షంలో చేరారు. ఆయన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-బంట్వారం



బంట్వారం మండల పరిధిలోని తోర్మామిడి, బోపునారం, సుల్తాన్‌పూర్, యాచారం, మాల సోమారం గ్రామాలలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్యర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సంతోష రాజు ,ఎంపీపీ ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్ తౌపిక్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, రంగారెడ్డి, మండల నాయకులు నర్సింలు, ఆలంపల్లీ శ్రీనివాస్, వీరేశం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమ రెడ్డి

నవతెలంగాణ-దోమ





ఎన్నికల వేళ మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లోనికి వస్తారని వారి మాటలకు మోసపోకుండా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమరెడ్డి అన్నారు. గురువారం దోమ మండల పరిధిలోని మల్లేపల్లి, కొండయపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి ఆయా గ్రామాలలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆమె ప్రజలకు వివరించారు. మరొక్క అవకాశం ఇవ్వండి, మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కొప్పుల మహేష్ రెడ్డినీ భారీ మేజార్టీతో గెలిపించి పరిగి గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

మోత్కూర్‌లో బీజేపీకి షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన మోత్కూరు మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

నవతెలంగాణ-దోమ





మండల పరిధిలోని మోత్కూర్ ఉపసర్పంచ్ కరణం శ్రీకాంత్‌రావు, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రావు, వార్డు మెంబెర్ చెంచు హనుమంతు, నాయకులు వెంకటయ్య, మల్లయ్య, మహిపాల్, ఆంజనేయులు, దస్తయ్య దాదాపుగా 50 మంది బీజేపీనీ వీడి పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో (బోరింగ్) చేతిపంపుల కాడా బిందెల బారులు కనిపించేవని, కానీ మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లానీరు అందుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ హాయంలో కరెంటు సమస్యలతో రైతులు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఇప్పుడు ఆ సమస్యలు లేకుండా చేసింది కేసీఆర్ అని తెలిపారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపిపి మల్లేషం, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మచ్చేందర్ రెడ్డి, కృష్ణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సంపల్లి మల్లేషం, నందయ్య, శశిధర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, తజ్జుమూల్, మొలాలి, సలీమ్, గ్రామ యువకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష 5 వేల జరిమానా

నవతెలంగాణ-మర్పల్లి

కులం పేరుతో దూషించిన ఓ వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష 5 వేల జరిమానా విధించినట్టు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. 2016 సంవత్సరంలో మర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి వడ్త్య మోహన్ విధులకు ఆటంకం కలిగించి కులం పేరుతో దూషించిన నేరానికి మండలంలోని వీర్లపల్లి గ్రామానికి చెందిన వడ్ల కాశీనాథ్ అనే వ్యక్తిపై ఎల్బీనగర్ ఎస్సీ ఎస్టీ కోర్టు 6 నెలల జైలు శిక్ష,5 వేల జరిమానా విధించినట్లు గురువారం ఆయన ఒ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ కేసు విచారణ అధికారి అయిన టి స్వామి డి.ఎస్.పి వికారాబాద్, కోర్ట్ కానిస్టేబుల్ గోపాల్ హెచ్ సి, రమేష్ పిసి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, పిసిఆఫీసర్లను అభినందించినట్టు ఆయన తెలిపారు.

రామ్మోహన్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల



కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గెలుపును ఆపడం ఎవరి తరం కాదని డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. గురువారం పరిగిలో రామ్మోహన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మద్దతుగా కుల్కచర్ల మండలం నుండి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఇప్పాయిపల్లి మాజీ సర్పంచ్ సతీష్ నాయక్ ,అంతారం సర్పంచ్ కృష్ణ , మాజీ ఎంపీపీ అంజలయ్య ,ఘనపూర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల



ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి రెండోసారి విజయం సాధించే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే మాకు శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బృంగి శ్రీశైలం, వెంకటేష్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆనంద్ గెలుపు ఖాయం



- ఎంపీపీ బట్టు లలిత రమేష్

నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపు ఖాయమని ఎంపీపీ బట్టు లలిత రమేశ్ అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో గురువారం మండల గ్రామ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, అశోక్ రెడ్డి, శాంత్ కుమార్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, మహేందర్, మాణిక్యం, అర్జున్ నాయక్, వెంకటేశం, ప్రభాకర్, అశోక్, నరేష్, లాలూ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో ఎన్నికల ప్రచారం

- బీఆర్ఎస్ ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ ఆనంద్‌ను గెలిపించండి

నవతెలంగాణ-బంట్వారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, బిఆర్ఎస్ మండల నాయకులు మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

● జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే కాలె యాదయ్య నామినేషన్‌కు షాబాద్ నుంచి చేవెళ్లకు భారీ కార్ల ర్యాలీతో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని అన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మూడవసారి సీఎం కావాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జడల రాజేందర్ ఖాన్, గౌడ్, ఇమ్రాన్, ముఖరం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

● ఉప సర్పంచ్ అసింహోలీ,జినుగుర్తి గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-తాండూరు రూరల్

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. తాండూరు మండలం జినుగుర్తి గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ అసింహోలీ గురువారం బీఆర్ఎస్‌ను వీడి, కాంగ్రెస్ తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి సంమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి, సాదారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మ కల నెరవేరాలంటే ఈనె 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోను అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో అమలు చేస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి మరో 20 రోజులు కార్యకర్తలు సైనికులా పనిచేస్తే తాండూరు గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర ఆలయ చైర్మన్ ప్రవీణ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, శామప్ప, రఘుకిషోర్, అజ్మత్ అలీ, శ్రీధర్‌గౌడ్, నరేష్, భాస్కర్, రాజేష్, రాజు, బొంగురు మాణిక్యం, మహేష్, నర్సింలు, బి.నరేందర్, హైమద్, ఆసిఫ్, హర్షద్, షారుక్ ఖాన్, బి.నర్సింలు, కాజాపాషా, ఎల్లప్ప, చంద్రప్ప, బాలరాజ్‌గౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

చేవెళ్లలో 13 నామినేషన్‌లు దాఖలు

● నియోజకవర్గం ఎన్నికల అధికారి సాయిరాం



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్లలో అసెంబ్లీకి 13 నామినేషన్‌లు వచ్చినట్టు చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల అధికారి సాయిరాం తెలిపారు. గురువారం చేవెళ్లలో 1. అరకలి కిరణ్ కుమార్, 2. మజ్లిస్ బచావ్ తెహరీక్ (ఎంబీటీ) 3. కొత్త రవీందర్ -స్వతంత్ర అభ్యర్థి, 4. బేగరి రతనయ్య -స్వతంత్ర అభ్యర్థి, 5. కొరాణి సాయన్న రత్నం- బీజేపీ అభ్యర్థి, 6. రెండోవసారి కొరాణి సాయన్న రత్నం- బీజేపీ అభ్యర్థి, 7. కాలె యాదయ్య- భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థి, 8. మద్దెల సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థి, 9.సున్నపు వసంతం-స్వతంత్ర అభ్యర్థి, 11.మేకల శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థి, 12.గిరిగళ్ల మాణిక్యం - స్వతంత్ర అభ్యర్థి, 13. భీమ్ భరత్ పామెన ఏ పామెన భీంభరత్ భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి, 14. తొండుపల్లి రాజు ఏ రాజామహేంద్రవర్మ - బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి, 15.కాలె యాదయ్య - భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థి, 16 ముప్పిడి స్టాలిన్ రవీంద్రమహారాజ్-ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి తుడుము పాండు -స్వతంత్ర అభ్యర్థి నామినేషన్‌లు వేసినట్టు తెలిపారు. రహదారిపై 100 మీటర్ల దూరంలో భారీ కేడ్లు ఏర్పాటు చేసి మూడంచల భద్రతను ఏర్పాటు చేసినట్టు వివరించారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో, ఆర్అండ్ బీ గెస్ట్ హౌ వద్ద, చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద మూడు చోట్ల భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐ లక్ష్మారెడ్డి నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహేశ్వరంలో 18 నామినేషన్లు దాఖలు

● రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్



నవతెలంగాణ-మహేశ్వరం

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం మహేశ్వరంలో 18 నామినేషన్లు దాఖలు అయినట్టు రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. 1.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తరుపున 1 నామినేషన్, 2. స్వతంత్ర అభ్యర్థిగా సూర్యప్రకాష్ రెడ్డి 1 నామినేషన్, 3. రాము యాదవ్ అలియెన్స్ ఆఫ్ - డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ నుండి 1, ఈ.సందీప్‌గౌడ్ ప్రజా ఏకపార్టీ నుంచి 1, 5. కల్లెం లక్ష్మారెడ్డి జన శంఖారావం పార్టీ నుంచి 1, 6. ఎస్. సవీందర్ స్వతంత్ర అభ్యర్థిగా 9, 7. అందెల శ్రీరాములు యాదవ్ బీజేపీ నుంచి 2, 8. జె. మహేష్ కుమార్ శివ సేన పార్టీ నుంచి 1, 9. కె.సురేశ్ భారతీయ చైతన్య యువ జన పార్టీ నుంచి 2, 10. సి. శివప్రసాద్ స్వతంత్ర అభ్యర్థిగా 1, 11. రఘురాం నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా 1, 12. కె. యాదయ్య స్వతంత్ర అభ్యర్థిగా 1, 13. మొహమ్మద్ తాజ్ దేశ్ జనత్ పార్టీ అభ్యర్థిగా 1, 14. జి. అమరేందర్ ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా 1, నామినేషన్లను దాఖలు చేసినట్టు తెలిపారు. ఈ రోజు వరకూ మొత్తం 35 నామినేషన్లు అందినట్టు ఎన్నికల అధికార్లు వెల్లడించారు.

చేవెళ్లలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్



నవతెలంగాణ-చేవెళ్ల

ఎన్నికల వేల అధికార బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగులుతోంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. చేవెళ్ల మండల పరిధి చన్‌వెల్లి ఎంపీటీసీ మమతా భూపతిరెడ్డి, ఆలూరు ఎంపీటీసీ వడ్ల నరేందర్ చారిలు చేవెళ్ల కాంగ్రెస్ సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎంపీటీసీలకు అధిక నిధులు అందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేనందునే పార్టీ వీడుతున్నట్టు చన్ వెల్లి ఎంపీటీసీ మమతా భూపతి రెడ్డి, ఆలూరు ఎంపీటీసీ వడ్ల నరేందర్ చారిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. బల్వంత్ రెడ్డి, కె.శ్రీకాంత్ రెడ్డి, సీ.ఇంద్రసేనారెడ్డి, బి. మహేష్ రెడ్డి, పి.రాకేష్ రెడ్డి, చిరుమని మహేందర్ రెడ్డి, పి. రాకేష్‌రెడ్డి, కె.మధుసూదనరెడ్డి, కురువ శ్రీనివాస్, సోమ ప్రవీణ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి

● ఫోక్సో చట్టంపై విద్యార్థుల, తల్లిదండ్రులు అవగాహన తప్పనిసరి

● తాండూరు కోర్టు న్యాయమూర్తి శివలీల

● పీపుల్స్ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-తాండూరు

విద్యార్థులు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని తాండూరు సివిల్ జడ్జి న్యాయమూర్తి శివలీల అన్నారు. గురువారం తాండూరు పట్టణ కేంద్రంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ విద్యార్థులకూ, తల్లిదండ్రులకు ఫోక్సో చట్టంపై అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువుపైనే దృష్టిలో పెట్టుకుని, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్, రూరల్ సీఐ రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మఠం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పాశం రవికుమార్, కళాశాల కార్యదర్శి ఉత్తమ్ చంద్, ప్రిన్సిపాల్ సత్యానంద్, న్యాయవాదులు అగ్గనూర్ జగదీశ్వర్, పి. గుండప్ప, కె. శ్రీనివాస్, కె.రవీందర్, బి.రవికుమార్, కె. విశ్వనాథ్, కమలాకర్, రవీందర్, బందెప్ప, మహిళ న్యాయవాదులు వాణిశ్రీ, రజిత, అనిత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా భీంభారత్‌కు అవకాశం ఇవ్వండి

● పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకటరెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

ఎమ్మెల్యేగా పామెన భీంభరత్‌కు అవకాశం ఇవ్వాలని పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకటరెడ్డి, గొనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలోని వివిధ కాలనీలలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మరో 20 రోజులు కాంగ్రెస్ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు.



ఘనంగా పామెన భీంభరత్ జన్మదిన వేడుకలు

చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ దవల్‌గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబపార్టీలే

● బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రత్నం సతీమణి భార్య ప్రమీల



నవతెలంగాణ-షాబాద్

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ పార్టీలేనని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్గొండ గూడ, ఆస్పల్లిగూడ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 70 ఎండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల బతుకులు ఏమి మార్చలేదన్నారు. పదేండ్ల కాలం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దోచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు మాణయ్య, నారాయణ, మహేష్, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం







- కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్
- జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆమనగల్

ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీదే విజయమని కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆమనగల్ బీసీ కాలనీతో పాటు మేడిగడ్డ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పలువురు జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఏఎంసీ వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఆమనగల్ బీఆర్ఎస్ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్, రాంనుంతల సర్పంచ్ వడ్యావత్ సోనా శ్రీను నాయక్, ఎంపీటీసీ సరిత పంతు నాయక్, నాయకులు సయ్యద్ ఖలీల్, ఎంగలి బాలకృష్ణ, రఘు, వస్పుల సాయిలు, వడ్డే వెంకటేష్, ఎనుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్‌రావు, వైస్ ఎంపీపీ జక్కు అనంత్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఆమనగల్ మండలంలోని పోలేపల్లి, కొత్త కుంట తాండా, మంగల్ కుంట తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సర్పంచ్ శోభ చందునాయక్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో ఇంటింటి ప్రచారం

కడ్తాల్ మండల కేంద్రంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహరెడ్డి గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి జైపాల్ యాదవ్‌ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, కంబాలపల్లి అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీ

నవతెలంగాణ-నవాబుపేట్

మండల పరిధిలోని గుబ్బడి పత్యాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమయపాలన పాటించడం లేదని, అందుకు ఆమెకు మెమో జారీ చేసినట్టు జిల్లా విద్యాధికారి తెలిపారు. ఇలాంటివి తిరిగి పునరావృతం మరోసారి అయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గంగ్యాడ ప్రాథమిక, నవాబ్‌పేట్ ఆదర్శ పాఠశాల, నవాబ్ పేట్ ఉన్నతపాఠశాలలో జరుగుతున్న సముదాయ సమావేశంలో పాల్గొని సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో మండల విద్యాధికారి గోపాల్, నవాబ్‌పేట్ కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం చరిత్ర తిరిగి రాస్తాం





- కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- 36 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదంతో 36 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ జెండా ఎగరేసి ఇబ్రహీంపట్నం చరిత్ర తిరిగి రాస్తామని కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్వో అనంత రెడ్డికి నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గడిచిన తొమ్మిదన్నర యెండ్లలో నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్న వాటి గురించి ఏ రోజు కూడా అసెంబ్లీలో మాట్లాడని అసమర్ధ ఎమ్మెల్యే అని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు హామీలను అమలు పరుస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు దీవిస్తే ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేస్తానన్నారు. మరో మలక్ పేటగా మారుస్తానని ప్రకటించారు.

"హస్త"మయమైన ఇబ్రహీంపట్నం...

మల్ రెడ్డి రంగారెడ్డి నామినేషన్ సందర్భంగా ఇబ్రహీంపట్నం పూర్తిగా కాంగ్రెస్ శ్రేణులతో సందడి నెలకొంది. పట్టణంలో ఎటువైపు చూసిన కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పట్టణం మొత్తం సందడి నెలకొంది. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు ఆయన నివాసం నుంచి ర్యాలీ ప్రారంభమైంది ముందుగా ఆయన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తొడూరులోని ఎల్లమ్మ టెంపుల్ వద్ద పూజలు నిర్వహించి భారీ జన సందోహంతో ఇబ్రహీంపట్నం చేరుకున్నారు ఆటోలతో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు మండలాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకుని అక్కడి నుంచి నేరుగా ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి అనంతరెడ్డికి తమ నామినేషన్ అందజేశారు. ఎల్బీనగర్ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాంరెడ్డి, జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ భూపతిగళ్ల మహిపాల్, టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, బీసీ శేఖర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను రెచ్చగొడుతున్నాయి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

అధికారం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను రెచ్చగొడుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన ఇరువర్గాల రాళ్ల దాడిని ఆయన ఖండించారు. హేయమైన చర్య అన్నారు. ఇలాంటి తరుణంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు డబ్బు, మద్యం పంపిణీ చేసి తమ అధికారం కోసం వైశ్యమ్యాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి దాడుల వల్ల ప్రయోజనం ఉండదన్నారు. దాడులకు పాల్పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆయా రాజకీయ పార్టీల ఎత్తుగడలను అంచనా వేయాలన్నారు. ప్రభుత్వం సైతం ఇలాంటి సందర్భంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని పై చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చేస్తు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తున్న వారిని దరిదాపుల్లోకి కూడా రానియొద్దన్నారు. ఇలాంటి తరుణంలోనే ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఇలాంటి ఘటనలను పాలక పక్షాలు, బూర్జువా పార్టీలు సృష్టిస్తాయని చెప్పారు. అందుకని వామపక్ష పార్టీలు ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తున్నాయని గుర్తు చేశారు.

నిషేధిత జాబితా నుంచి విద్యానగర్ కాలనీకి విముక్తి

- కాలనీ అధ్యక్షులు యం.ఏ.పాషా
- ఏడు సంవత్సరాలుగా ఇబ్బందులు పడ్డ కాలనీ వాసులు
- కొనుగోలు అమ్మకాలకు అనుమతులు ఇచ్చిన దేవాదాయ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ

నవతెలంగాణ-ఆమనగల్



నిషేధిత జాబితా నుంచి విద్యానగర్ కాలనీకి విముక్తి కలిగినట్టు కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు యం.ఏ. పాషా తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ రాష్ట్ర, జిల్లా కార్యాలయాల నుండి అందిన అనుమతుల పత్రాలను గురువారం అమనగల్ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌కు ఆయన కాలనీ కమిటీ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆమనగల్ పట్టణంలోని సర్వే నెంబర్ 1457,1459 లో ఉన్న విద్యానగర్ కాలనీ దేవుని మాన్యం భూములకు ఆనుసరించి ఉండడంతో 2016 నుంచి సంబందిత శాఖకు చెందిన ప్రభుత్వ అధికారులు ఈ కాలనీలో ఉన్న ప్లాట్ల కొనుగోలు విక్రయాలను నిలిపి వేయడంతో పాటు నూతన ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు నిరాకరించారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు అందరు మొక్కవోని ధైర్యంతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని కాలనీ ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికలు రూపొందించి దేవాదాయ శాఖతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ రాష్ట్ర జిల్లా కార్యాలయాలకు అర్జీలు పెట్టుకొన్నారు. ఈక్రమంలో అలుపెరుగని విక్రమార్కుడిలా కాలనీ కమిటీ సభ్యులు అనేక పర్యాయాలు సంబందిత అధికారులకు కావలసిన ధృవ పత్రాలను అందజేశారు. ఈక్రమంలో నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఇటీవల ఆదేశాలు జారీ చేసినట్టు పాషా తెలిపారు. సంబందిత ఉత్తర్వుల పత్రాలను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మహేశ్వరంతో పాటు ఆమనగల్ మున్సిపల్ కమిషనర్‌కు అందజేసినట్టు ఆయన చెప్పారు. నిషేధిత జాబితా నుంచి విద్యానగర్ కాలనీకి విముక్తి కలగడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కాలనీ సంక్షేమ సంఘం కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ వర్కాల శేఖర్, కార్యదర్శి జంగయ్య, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, ముఖ్య సలహాదారు పాండు నాయక్, సభ్యులు వేంకటేశ్వర్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయం

కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలుపు ఖాయమని కౌన్సిలర్ డాక్టర్ పత్తి శ్రీకాంత్‌రావ్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీలోని 6వ వార్డులో నాయకులతో కలిసి ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాష్ గౌడ్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కార్యక్రమంల్లో గ్రామాధ్యక్షులు దయానంద్, స్వరూప్, నాయకులు మహిళలు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం

- చిత్రపురి కాలనీ అధ్యక్షులు బీఆర్ఎస్‌లోకి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

రాబోయె రోజుల్లో మణికొండ మున్సిపాలిటీలో ప్రతిపక్షాలను లేకుండ చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి టి. ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ చిత్ర పురి కాలనీ అధ్యక్షులు వల్లబలేని అనిల్ కుమార్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంల్లో రామకృష్ణరెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బండ్లగూడ మాజీ సర్పంచ్ హరికృష్ణ

నవతెలంగాణ-గండిపేట్

బండ్లగూడ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సినీయర్ నాయకులు గంగాని హరికృష్ణ కాంగ్రెస్‌లో చేరారు. గురువారం రేవంత్‌రెడ్డి సమక్షంల్లో గండిపేట్ మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ హాయంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముంగిజైపాల్‌రెడ్డి, ఎ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం నాయకులు పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారు. మంచిరేవుల గ్రామంలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, నార్సింగి సహాకార సంఘ వైస్ ఛైర్మెన్ విష్ణు వర్ధన్‌రెడ్డి, వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి వివేకనందనగర్ కాలనీలో ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సమక్షంలో, బండ్లగూడ కార్పొరేషన్‌లోని కిస్మత్‌పూర్ గ్రామంలో కార్పొరేటర్ అఖిలాసంగారెడ్డి సమక్షంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్, అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, కార్పొరేటర్లు సాగర్ గౌడ్, మార్కెట్ వైస్ ఛైర్మెన్ ప్రవీణ్‌యాదవ్, నాయకులు పొన్న రమేష్, శ్రీనివాస్, మహేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పరస్పర ఆరోపణలు

ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చేసుకున్న రాళ్ల దాడిని ఆ రెండు పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకున్నాయి. ఓటమి భయంతోనే దాడి చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించగా, మరోసారి తన చేతిలో ఓడిపోతున్నట్టు తెలిసే కాంగ్రెస్ నాయకులు దాడులకు పూనుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మండిపడ్డారు. తమ కార్యకర్తల జోలికి వస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఒకరంటే, దాడులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మరోకరు ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని రంగారెడ్డి ప్రశ్నించారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

- ఓటమి భయంతోనే దాడి చేశారని కాంగ్రెస్ ఆరోపణ
- మరోసారి ఓడిపోతున్నట్టు తెలిసే దాడులంటూ బీఆర్ఎస్

మా కార్యకర్తల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



దాడిని స్థానిక ఎమ్మెల్యే ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ ర్యాలీలో జరిగిన ఘర్షణలో బీఆర్ఎస్ కార్యకర్తలకు 36 మందికి గాయాలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు కావాలని బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎక్కడ ఓడిపోతామని భయంతో దాడులకు పాల్పడ్డారన్నారు. ఇలాంటి దాడులు సహించేది లేదని పోలీస్ శాఖ కూడా దాడులకు పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి దాడులకు భయపడే వాడిని కాదని, నాపై మూడు సార్లు పోటీ చేసి ఓడిపోయారన్నారు. ర్యాలీకి వచ్చిన జనాన్ని చూసి ఓర్వలేకే మా కార్యాలయం వద్ద ఉన్న కార్యకర్తలపై రాళ్ల దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఎన్నికల్లో గెలుపుపొంది ఆ గెలుపు ద్వారానే సరైన సమాధానం చెప్తామన్నారు. గత 15 సంవత్సరాలుగా శాంతియుతంగా ఉన్న ఇబ్రహీంపట్నంలో ఇలాంటి దాడులు విషాదకరమని దాడిలో గాయపడ్డ మా కార్యకర్తలకు నేను అండగా ఉంటానని తెలిపారు.

పోలీసుల వైఫల్యం వల్లనే బీఆర్ఎస్ దాడి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



తమ నామినేషన్ సందర్భంగా పోలీసులు బందోబస్తులో వైఫల్యం చెందారన్నారు. వారి వైఫల్యం కారణంగానే బీఆర్ఎస్ కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారని చెప్పారు. ఇరువురిని ఒకే సారి ఎలా అనుమతిస్తారన్నారు. గడిచిన 15 సంవత్సరాలుగా చేసిన అవినీతిని వల్ల ఓటమి ఖాయమని తెలిసే ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ పాల్పడుతుందన్నారు. ప్రజలు ఈ సారి కిషన్‌రెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎందుకు బందోబస్తు ఏర్పాటు చేయలేదని ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. తమ కార్యకర్తలపై దాడులు చేసిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు.



అభివృద్ధి చేశాను మరోసారి అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

అభివృద్ధి చేశాను, మరొక్కసారి అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగపూర్, ఉమ్మెంతాల్, పులుసుమామిడి, చిన్న ఎల్కిచెర్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, మరొక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. గత తొమ్మిదిన్నార సంవత్సరాలుగా ప్రజాల్లోనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నాని తెలిపారు. కేసీఆర్ ముచ్చటగా మూడో సారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని తెలిపారు. కేసీఆర్ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఎలుగొండ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, సీనియర్ నాయకులు సయ్యద్ సాదిక్, గోపాల్ పాల్గొన్నారు.

మానసిక వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-కొత్తూరు



వివాహితను కుటుంబ సభ్యులు మానసికంగా వేధించడంతో తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుట్ట తండాలో గురువారం చోటు చేసుకుంది. సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం మూడవత్ బాబు రుక్కమ్మలకు 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఐదు సంవత్సరాలుగా భర్త మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తరచుగా భార్య మానసికంగా వేధిస్తున్నాడు. పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి పలుమార్లు హెచ్చరించిన అతనిలో మార్పు రాలేదు. దీంతో భార్య రుక్కమ్మ (35) ఆమె తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి జటావత్ చంద్రు తన కూతురు అత్త అంకి మామ కెస్య బావ చందర్ మానసికంగా శారీరకంగా వేధించడంతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

13 మంది అభ్యర్థులు..19 నామినేషన్లు







- సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య
- బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- నాయకులు వెంట భారీగా వచ్చిన కార్యకర్తలు, నాయకులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో నామినేషన్ల జోరు కొనసాగుతుంది. నామినేషన్ల ప్రక్రియ చివరి ఘట్టానికి రావడంతో వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు.. 19 నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి 2 సెట్ల నామినేషన్ వేయగా, బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్రెడ్డి 3 సెట్లు నామినేషన్ వేసారు. ఇక సీపీఐ(ఎం) అభ్యర్థి పి. యాదయ్య, డిఎస్పీ అభ్యర్థి తులసిగారి రవీందర్, యుగతులసి పార్టీ అభ్యర్థి సుధాకర్ రెడ్డి, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి సందీప్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేసారు. ఇక స్వతంత్ర అభ్యర్థులు చిక్కుడు గుండాలు, కొంతం మాధవ రెడ్డి, మాలోత్ శివ, వంగేటి నరేందర్ రెడ్డి, మంకు మురలి, రావుల సాయి కిరణ్లు తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అనంతరెడ్డికి అందజేశారు. నేడు చివరి రోజు కావడంతో మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశముంది.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి



- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- నియోజకవర్గంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం
- కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో కలిసి గురువారం ఆయన నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. ప్రచారానికి ఆయా గ్రామాలకు వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డిని స్థానిక నాయకులు మహిళలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కసిరెడి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సభ్యులు అందరు కలిసి కట్టుగా ప్రచారం నిర్వహించి కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, మండల అధ్యక్షులు బిచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, రాంచందర్ నాయక్, సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు గౌడ్, భాస్కర్ రెడ్డి, హన్మా నాయక్, వేణుగోపాల్ పంతులు, యాదగిరి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జహంగీర్ అలి, ఎక్బాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్‌లో ఇంటింటి ప్రచారం

మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఆమనగల్ పట్టణంలోని ప్రేమ్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, అలీం, పట్టణ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, ఖాదర్, కాలే మల్లయ్య రహీం, అవ్వారి శివలింగం, కరీం, సోషల్ మీడియా మండల కన్వీనర్ నాజర్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.







అభివృద్ధి అంటేనే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు కిటకిటలాడిన ఇబ్రహీంపట్నం
- అత్యంత జనవాహినీ మధ్య కిషన్ రెడ్డి నామినేషన్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

అభివద్ధి అంటేనే కిషన్ రెడియని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులతో ఇబ్రహీంపట్నం గులాబీమయం అయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అంచలంచెలుగా అభివద్ధి చేసుకుంటున్నామని చెప్పారు. సుమారు రూ.3000 కోట్లతో అభివద్ధి చేసినట్లు వివరించారు. మరింత అభివద్ధి జరిగేందుకు బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలకు సూచించారు. అభివద్ధి అంటేనే కిషన్ రెడ్డి అనే రీతిలో ఇబ్రహీంపట్నం దశాదిశా మార్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నానికి నిధుల వరద పారిందన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివద్ధి చెందాయన్నారు.

గులాబీమయమైన ఇబ్రహీంపట్నం

మంచిరెడ్డి కిషన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఇబ్రహీంపట్నం గులాబీమమైంది. భారీగా తరలివచ్చిన జన సందోహంతో నిండిపోయింది. తన నామినేషన్ సందర్భంగా శాస్త్రా గార్డెన్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం శాస్త్ర గార్డెన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బోనాలతో మహిళల బతుకమ్మ ఆటలు, కళాకారుల నత్యాలు, ఒగ్గు కళాకారుల డప్పు వాయిద్యాలతో ఇబ్రహీంపట్నం మారుమోగింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అశేషంగా జరిగే తరలివచ్చిన జన సందోహంతో ఈ ప్రాంతం తొనికిసలాండింది.

ప్రత్యేక ఆకర్షనగా బోనాలు..

ఈ ర్యాలీలో డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాలు, తెలంగాణ సంస్కతిలో భాగమైన బోనాలు, పీర్లతో ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ర్యాలీలో పార్టీ జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల క్రిష్ణారెడ్డి, సీనియర్‌నాయకులు క్యామ మల్లేష్, ప్రశాంత్‌కుమార్ రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, రమేష్, జంగయ్య ఆకుల యాదగిరి తదితరలున్నారు.







బీఎల్ఎఫ్ అభ్యర్థి హరీష్‌గౌడ్ నామినేషన్

నవతెలంగాణ-గండిపేట్



ఎంసీపీఐ(యు) బీఎల్ఎఫ్ బలర్చిన రాజేంద్రనగర్ నియోజకవర్గ అభ్యర్థిగా గోప్పుల హరిష్‌గౌడ్‌ను ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. గురువారం రాజేంద్రనగర్‌లోని ఆర్డీఓ ఆఫీసుల్లో తమ అనుచరులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తెలంగాణ అసెంబ్లీలోకి ప్రజల తరుపున మాట్లాడే గొంతును పంపించాలన్నారు. ప్రజల పక్షాన ఉండే వారిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్, వెంకటాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్దెత్తున అధికార పార్టీ బీఆర్ఎస్‌ను వీడి సర్పంచ్ పయ్యావుల రమేష్ యదవ్ అధ్వర్యంలో ఖానాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గోలి

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన క్యామ అంజయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ గురువారం డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అసంపూర్తిగా తన ఇంటి నిర్మాణానికి ఇబ్బందులు పడుతున్న వారికి చేయుతగా వారు రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, కంబాలపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన తండ యువకులు

నవతెలంగాణ-దోమ



మండల పరిధిలోని బాసుపల్లి, జంగిర్ సాబ్ తండకు చెందిన యువకులు దోమ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. గణేశ్, హరి, శరత్, శ్రీను, సికిందర్, సునిల్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, కృష్ణరెడ్డి, దోమ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి, పల్లిరాజు తదితరులు పాల్గొన్నారు.



మర్పల్లి తాండలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు **నవతెలంగాణ-మర్పల్లి**



మండలంలోని కల్క్యాడ గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు **నవతెలంగాణ-మర్పల్లి**

జన సందోహం మధ్య పైలెట్ నామినేషన్

- భారీగా తరలి వచ్చిన నియోజకవర్గ ప్రజలు
- బీఆర్ఎస్ కార్యకర్తలతో కిక్కిరిసిన తాండూరు రోడ్లు
- తాండూరులో రూ.1680 కోట్లతో అభివృద్ధి చేశాం
- తాండూరు గడ్డపై తొడగొట్టి సవాల్ చేసిన ఎమ్మెల్యే
- ఇంటోనికి.. బయటోకి మధ్య జరుగుతున్న ఎన్నికలు
- తాండూరులో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం
- చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి





నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి 40వేల జన సందోహం మధ్య భారీ ర్యాలీతో రెండవ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజక వర్గంలోని నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. తాండూరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో రోడ్లన్నీ కిక్కిరిసి అయ్యాయి.

ఈ సందర్భంగా తాండూరు పట్టణ కేంద్రంలోని ఇంద్ర చౌక్‌లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా రెండేళ్ల కాలంలో రూ.1680 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తాండూరులో విజయం తనదేనని తొడ కొట్టారు. తాండూరు బిడ్డకు మరోసారి అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపాలని ప్రజలను వేడుకున్నారు. తాండూరు ముక్కుమొహం తేలువనోనికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు తెలియజేశారు. దొంగలందరూ ఏకమై తాండూరుపై కుట్రపన్నారు అన్నారు. విచ్ఛిన్నకర శక్తులన్నీ ఒకటి అవుతున్నాయన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చిన పరాయి వ్యక్తులకు తాండూరులో స్థానం లేదన్నారు. డబ్బు సంచులతో తాండూరు ప్రజల ఆత్మాభిమాన్నాని కొనలేరన్నారు. తాండూరు భవిష్యత్తుతో ఆడుకుంటున్న శక్తులకు గుణపాఠం చెప్పాలన్నారు. ప్రతి గడపకూ వెళ్లి తాండూరు పై సాగుతున్న కుట్రను వివరించాలన్నారు. ఇది నామినేషన్ ర్యాలీగా కనిపించడం లేదు విజయోత్సవ ర్యాలీ గా కనపడుతుందన్నారు. తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తాండూర్‌లో బీఆర్ఎస్ గెలవడం ఖాయం అన్నారు. ఇవి ఇంటోనికి.. బయటోకి మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు. రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్‌ప్సన్ వీణశ్రీనివాస్ చారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.





అభ్యర్థికి ఘన స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ నిర్వహించిన నామినేషన్ దాఖలు ర్యాలీలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్, ఉపాధ్యక్షులు కప్పెరా దుర్గేశ్, ముషారఫ్, సాయి కిషోర్, మందుల సైదులు, ఖాజా, నందు యాదవ్, శివ, మెహ్రాజ్, అసద్, వెంకట్ లు జగదీశ్వర్ గౌడ్‌పై క్రెన్‌తో పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. భారీ మెజారిటీ దిశగా కాంగ్రెస్‌ను తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ కృషి చేస్తుందని వారు తెలిపారు.

గంగారంలో....

హైదర్‌నగర్ డివిజన్ నుండి చేపట్టిన కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్‌గౌడ్ నామినేషన్ ర్యాలీకి చందానగర్ డివిజన్‌లో గల గంగారాం గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహం దగర భారీగా స్వాగతం పలికా రు. వీరిలో గంగదరి శివకుమార్, నర్సింగరావు, శ్రీహరి, శ్రీనివాస్, హరికృష్ణ, విష్ణు, కృష్ణ, దుర్గదస్, నాగరాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఎదుర్కొనే సత్తా ప్రతిపక్షాలకు లేదు

- బీఆర్ఎస్ ఎలక్షన్ ఏజెంట్ సుర్వి మనోహర్ గౌడ్

నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను ఈ ఎన్నికల్లో ఎదుర్కొనే సత్తా ప్రతిపక్ష పార్టీలకు లేదని ఎలక్షన్ ఏజెంట్ సుర్వి మనోహర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన బీఆర్ఎస్ అభ్యర్థి టి ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల ఆదరాభిమానులతో మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రకాష్‌గౌడ్ ఘనవిజయం సాధించారని అన్నారు ఆయన వెంట రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చినా నేనున్నానంటూ పార్టీలకతీతంగా సమస్య పరిష్కరిస్తున్న గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఆయనను ఎదుర్కొనే శక్తి ప్రతిపక్ష పార్టీలకు లేదన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే ఈసారి లక్ష మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చిన ఘనత కూడా ఆయనదేనని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలో రావాలని అన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మరోసారి గెలవాలని అన్నారు.

శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థిగా రవికుమార్‌యాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఇన్నీ రోజులు ఎంతో ఉత్కంఠ రేపిన శేరిలింగంపల్లి బీజేపీ టికెట్ ఖరారు అయింది. శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థిగా రవికుమార్‌యాదవ్‌ను ఆ పార్టీ ప్రకటించింది. ఈ టికెట్ కోసం బీజేపీ, జనసేనలు తీవ్ర పోటీ పడ్డాయి. పొత్తులో భాగంగా ఈ టికెట్ కావాలని జనసేన పట్టుబట్టింది. అయితే చివరికి ఈ టికెట్ బీజేపీకే కేటాయించారు. బీజేపీ నుంచి ఇద్దరు, ముగ్గురు టికెట్ ఆశించారు. గజ్జల యోగానంద్, మొవ్వ సత్యనారాయణతోపాటు రవికు మార్‌యాదవ్ సైతం టికెట్ ఆశించారు. అయితే బీజేపీ అధిష్టానం రవికుమార్‌యాదవ్‌కే టికెట్ కేటాయించింది. దాంతో ఆయన వర్గీయులు సంతోషం వ్యక్తం చేశారు. సంబురాలు చేసుకున్నారు. శుక్రవారం నామినేషన్ వేయనున్నట్టు వారు తెలిపారు.

రవికుమార్ యాదవ్ ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మారబోయిన రవికుమార్ యాదవ్‌ను ప్రకటించడం పట్ల ఆర్ కే వై టీమ్ సభ్యులు, బీజేపీ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, జే. శ్రీను, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, జే. రాము లు హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో రవికుమార్ యాదవ్ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

గడ్డం ప్రసాద్‌ను గెలిపించుకుందాం

- మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కుమార్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజులరమేష్‌కుమార్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు గుడుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైసలకు పదవులు అమ్ముకునే ఎమ్మెల్యే ఆనంద్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఘాటైన విమర్శలు చేశారు. మహిళా చైర్‌పర్సన్ అయిన తనకు మొదటిసారి ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తే.. ఎమ్మెల్యే ఆనంద్ అహంకారంగా ప్రవర్తించాడన్నారు. వికారాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేద్దామంటే అడుగడుగునా అడ్డుపడ్డాడని, అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించుకుంటే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ , కౌన్సిలర్ మురళి, దేవి రెడ్యానాయక్, నాయకులు రెడ్యానాయక్, మాజీ జడ్పీటీసీ ముక్తాహార్ షరీఫ్, మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ చెల్లెలు, మల్లికార్జున్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థినుల బాధలకు చలించిన జిల్లా న్యాయమూర్తులు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్



వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్లో వంటచేసేవారు లేరు. దాంతో అక్కడి విద్యార్థులు పస్తులు ఉంటున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో రావడంతో చలించిపోయిన వికారాబాద్ జిల్లా న్యాయసేవ అధికారసంస్థ చైర్మెన్ కె.సుదర్శన్ చలించారు.

వెంటనే ఆయన స్పందించి జిల్లా సెక్రెటరీ న్యాయమూర్తి డి బి శీతల్, జిల్లా విద్యాశాఖ అధికారులును, నవాబుపేట్ మండల విద్యాధికారిని పిలిపించారు. వెంటనే వంట పని చేసే వారిని నియమిచాలని ఆదేశించారు. లేదంటే విద్యార్థునులు భోజనంకు చాలా ఇబ్బందులు పడుతారని తెలిపారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి కవిత, సుజాత అనే మహిళలను హాస్టల్లో వంట మనుషులుగా నియమించారు.

నార్సింగిలో కాంగ్రెస్‌కు భారీ షాక్









- బీఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్ ఉషమ్మ
- పార్టీలోకి ఆహ్వానించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి స్థానం లేకపోవడంతోనే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు నాయకులు చెబుతున్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ కౌన్సిలర్, కాంగ్రెస్ మాజీ జడ్పిటిసి రేఖాదేవి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారితో పాటు నార్సింగికు చెందిన ఉషారాణి, ఇతర మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు తిరుగు లేదన్నారు. కాంగ్రెస్ నుంచి కీలక ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లోకి చేరడం కొండంతా బలమన్నారు. ముచ్చటగా నాల్గొసారి విజయం ఖాయమన్నారు. ఇతర పార్టీల నాయకులు తమ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్, నార్సింగి ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ ఛైర్మెన్లు వేంకటేష్‌యాదవ్, మేకల ప్రవీణ్‌యాదవ్, కమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, పొన్న రమేష్, మహేష్‌రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్‌రావ్, ప్రవీణ్‌కుమార్, అరుణజ్యోతి, ప్రియాదర్శిని, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ చంద్రశేఖర్‌రెడ్డి, పత్తి రాజు, గోపాల గణేష్‌కుమార్, జితేందర్, ఫరూక్, రాజేష్, నాగేష్‌యాదవ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తలకొండపల్లి



ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, ఏఎంసి చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 80 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ రాములు, కటికల శేఖర్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు నిదురం యాదయ్య, ఉపాధ్యక్షులు చెన్నయ్య, గణేష్, యూత్ అధ్యక్షులు అశోక్, గోదా నరసింహగౌడ్, వనం నర్సింహా, పాలాది రామయ్య,అయ్యన్న, మంకల్ యాదయ్య,మంద రమేష్, సౌడం రమేష్, రామకొండ, లక్ష్మణ కొండ, శంకర్, బైండ్ల కృష్ణ, మల్లయ్య, కురుమయ్య, నిదురం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన గండికోట ఆంజనేయులు ఆకస్మికంగా మృతిచెందాడు. గురువారం విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి రూ. 3 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు టీ. ప్రశాంత్ రెడ్డి, అనంత రాములు, మధుసూదన్ రెడ్డి, జోళం వెంకటయ్య, విజేందర్ జోలం, ఇట్యాల రవీందర్, లింగం యాదవ్, ఎట్టి రాజు, ప్రవీణ్, టేకుల కొండల్, గాజుల ఆంజనేయులు, రాఘవేందర్, వీరేష్, పర్వతాలు, సైదులు యాదవ్, అభినవ్, గాజుల అశోక్, కోలా అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలకు హాజరైన సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని గురువారం వెల్జాల్ గ్రామానికి చెందిన సురెడ్డి వెంకట్ రెడ్డి కూతురు వివాహానికి, రాంపూర్ గ్రామానికి చెందిన జంగయ్య కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో విజయ్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, పెంటయ్యగౌడ్, యాదయ్య, రాఘవేందర్‌గౌడ్, రాజు గుప్తా, శేఖర్ యాదవ్, గోవర్ధన్ గౌడ్, సుధాకర్, పెంటయ్య రమేష్, బంధులాల్, సంపత్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ అసెంబ్లీకి పది నామినేషన్లు దాఖలు

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగా-షాద్‌నగర్

షాద్‌నగర్ అసెంబ్లీ పోటీ కోసం పదిమంది నామినేషన్స్ వేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. వెంకట మాధవరావు విలేకరులకు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ నుండి ప్రశాంత్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నుండి అందె బాబయ్య, బీ.ఎస్.పి పార్టీ నుండి మరొకరు రాము, విద్యార్థుల రాజకీయ పార్టీ నుండి వినయ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా చంద్రమౌళి, తుప్పుడు నర్సయ్య మాదిగ, నరసింహ రుస్తుం నామినేషన్ వేసినట్టు అధికారులు తెలిపారు.

బీఎస్పీ ఎన్నికల నామినేషన్‌లో జన ప్రభంజనం



స్వచ్ఛందగా తరలి వచ్చిన బహుజనులు

నీలి జెండాలతో భారీ ర్యాలీగా ప్రశాంత్ ముదిరాజ్ నామినేషన్

నవతెలంగాణ-షాద్‌నగర్



అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ షాద్‌నగర్‌లో ఆర్భాటంగా సాగుతోంది. బీఎస్పీ అభ్యర్థిగా యువనేత ప్రశాంత్ ముదిరాజ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో బహుజనులు కదం తొక్కారు. యువ నాయకుడు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా బహుజనుల దండు కదిలింది. పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయం నుండి పట్టణ ముఖ్య కూడలి గుండా ర్యాలీగా వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవరావుకి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో బహుజనుల రాజ్యం రాబోతుందని బహుజనులంతా ఏకతాటిపై వచ్చి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు తమ తమ ఆస్తులను పెంచుకోవడానికి ప్రయత్నిస్తారని వారికి ఏమాత్రం అధికారం ఇవ్వకూడదని,బడుగు బలహీన వర్గాల కోసం అండగా నిలబడే బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు లింగం, నియోజకవర్గ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుండేటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు భవిష్యత్

- మాదిగల విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తలకొండపల్లి

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు మంచి భవిష్యత్ ఉంటుందని, ఎస్సీ వర్గీకరణ కోసం తాడోపేడో తేల్చుకునే సమయం ఆసన్నమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రటరీ కిరణ్ పూలె మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే స్పర్జన్ రాజు మాదిగ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్, జూలపల్లి, పడకల్‌చ చౌదర్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాలే బాల్ జంగయ్య, కాలే శేఖర్ ఆధ్వర్యంలో ఈ నెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగబోయే మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి గ్రామ ఉపాధ్యక్షులు శరత్ చంద్ర మాదిగ, కార్యవర్గ సభ్యులు ఏదుల అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కాలే, కిరణ్, పరశురాములు, సుధాకర్, పారేష, ఈశ్వర్, విష్ణు, రాములు, ఇదమయ్యా, రమేష్ , గోపాల్ , మహేష్ , సంజీవ, రమేష్ ,అనిల్, శ్రీశైలం, నరసింహ, శ్రీను, రమేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గురువారం పడమర తండా గ్రామ పంచాయతీకి చెందిన పత్యావత్ రుకలి మృతిచెందింది. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెకంటేశ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 3వేలు, ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి రూ. 3వేలు, సర్పంచ్ బుజ్జి కృష్ణ నాయక్ రూ. 2 వేలు, రాములు నాయక్ రూ. 2 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్య నాయక్ ,కొర్ర శ్రీనువాస్ నాయక్, వార్డు సభ్యులు వీ శంకర్, పుల్యరతన్ పి పాండు, ఆర్ పాండు, కె హనుమంతు, పి రవి, పి మల్లేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పరిగి కాంగ్రెస్ అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా దోమ మండల పరిధిలోని రాకొండ, బొంపల్లి ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన కొమ్ము నర్సింలు కుమారుడు కొమ్ము శ్రీనివాస్ ఏర్పాటు చేసిన నూతన టిఫిన్ సెంటర్‌ను దోమ మండల వైస్ ఎంపీపీ గుర్మిట్కల్ మల్లేశం ప్రారంభించారు. కార్యక్రమంలో శశీదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కరణం శ్రీకాంత్‌రావు, మౌలాలి, నందయ్య పాండు, మల్లేశం, వెంకటయ్య, శేఖర్, రాఘవపూర్ సర్పంచ్ జగన్, అంజిలయ్య, సాయిలు, రమేష్, నర్సింలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

కొనసాగుతున్న నామినేషన్ల పర్వం





- నేడు నామినేషన్ దాఖలు చేసేందుకు చివరి రోజు
- ఎన్నికల అధికారి తాండూరు ఆర్డీవో శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-తాండూరు

నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి రోజుకు చేరుకుంటుంది. గురువారం ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎన్నికల అధికారి, తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు తెలిపారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, తల్లి ప్రమోదిని రెడ్డి, కాంగ్రెస్ నుంచి డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, బహుజన లెఫ్ట్ పార్టీ నుంచి మారోజు సునీల్ కుమార్, బీజేపీ నుంచి యు.రమేష్ కుమార్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి గౌరీ శ్రీశైలంలతో పాటు స్వతంత్రులుగా మంబాపూర్ విజయేందర్, జనసేన పార్టీ నుంచి నేమూరి శంకర్ గౌడ్ లు మొత్తం 8 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 21 నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. ఇందులో కొందరు డబుల్ సెట్లు దాఖలు చేసినట్టు వెల్లడించారు.





రోహిత్‌రెడ్డి నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

అధిక సంఖ్యలో ర్యాలీకి తరలిన గులాబీ దళం

నవతెలంగాణ-తాండూరు రూరల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి నామినేషన్ ర్యాలీకి గురువారం మండలంలోని అంతరం, అల్లాపూర్, కోటబాస్‌పల్లి, బెల్కాటూర్, మిట్టబాస్‌పల్లి, గుంత బాస్‌పల్లి, సిరిగిరిపేట, మల్కాపూర్, సంగం కాలన్, గోనూర్, వీరిశెట్టిపల్లి, చంద్రవంచ ఖాంశీ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పరిగి

పరిగి మండలం ఇబ్రహీంపూర్ గ్రామం నుంచీ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో గురువారం చేరారు. యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్, శ్రీను, శివకుమార్, అనంతయ్య, మరో 50 మందికి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విష్ణు వర్ధన్, రజనీకాంత్ రెడ్డి, బాలయ్య, అనంత రెడ్డి, ముజాఫర్, బాబు, కిష్టయ్య, ఇక్బాల్, నారాయణ, సలీం తదితరులు పాల్గొన్నారు.

జననేత భీంభరత్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





నవతెలంగాణ-మొయినాబాద్

జననేత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్ జన్మదిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఉదయం 6 గంటలకు చిన్న మంగళారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై, అభ్యర్థి భీంభరత్‌కు గజమాలతో సన్మానించి, కేక్‌కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదిన సందర్భంగా చేవెళ్ల గడ్డపైన ఎమ్మెల్యేగా గెలవాలని 'యుద్ధం మొదలైందనే' పాట సిడీని భీంభరత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మారుతి కిరణ్ భూనేటి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఆర్వో కార్యాలయంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ కుమార్‌కి నామినేషన్ పత్రాలు అందజేశారు. కొడంగల్ చౌరస్తా నుండి బస్టాండ్, గంజి రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకూ వేలాదిమంది బీజేపీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఒక అవకాశం ఇచ్చి ఆదరించాలని కోరారు. ఎల్లవేళలా ప్రజల మధ్య ఉంటు ప్రజాసేవ నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన టి.రామ్మోహన్ రెడ్డి





నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఆర్వో ఆఫీస్‌లో పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి విజయ కుమారికి అందజేశారు. అంతకుముందు రామ్మోహన్ రెడ్డి నివాసం నుంచి దాదా పు వేలాది మంది కార్యకర్తలతో బస్టాండ్ మీద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో వెళ్లి నామి నేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

రాబోయే ఎన్నికల్లో పరిగి ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పరిగి నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. మహేష్ రెడ్డి కుటుంబం 30 సంవత్సరాలు పాలనలో పరిగి ప్రజల అభివృద్ధిని మరిచి ఆయన ఆస్తులను పెంచుకున్నారు తప్ప ఏనాడు అభివృద్ధి వైపు చూడలేదని విమర్శించారు. గత కాంగ్రెస్ పాలనలో మంజూరైనటువంటి వేలాది కోట్ల రూపాయల ప్రాజె క్టులను కేసీఆర్ రద్దుచేసి తన సొంత నియోజకవర్గానికి తరలించుకుపోయాడని అన్నారు. కనుక రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.



దోమ మండల పరిధిలోని గుండాల గ్రామ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ తుప్పల రాము కుమారుడు తుప్పల రిత్విక్ మూడో పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామ్ గోవర్ధన్ రెడ్డి, గుండాల్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయ కులు ప్రభాకర్ రెడ్డి, రామ్ నర్సింహారెడ్డి, జె గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, కర్రే చెన్నప్ప, అంజి రావణ్, కురువ బీరప్ప, మల్‌రెడ్డి, రాములు, దాసరిగుట్ట శ్రీను, చింతకింది దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

బీఎస్పీ అభ్యర్థిగా ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ నామినేషన్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా కొత్తగూడకు చెందిన ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ గురువారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పదేండ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రభుత్వ భూములన్నీ అధికార పార్టీ వారు కబ్జాలు చేశారని, వారి ఆగడాలను అరికట్టి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగాలంటే తనను గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-మోమిణపేట

బీఆర్ఎస్ మోమిన్‌పేట మండల అధ్యక్షులు నర్సంహారెడ్డి ఆధ్వర్యంలో ఎనకతల గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

గ్రాన్యూల్స్ ఇండియా త్రైమాసిక ఫలితాలు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2023తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణప్రసాద్ చిగురుపాటి మాట్లాడుతూ సిస్టమ్స్, ఐటీ భద్రతను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. ఐటీ ద్వారా గణనీయంగా.. క్యూ1తో పోలిస్తే ఈ త్రైమాసికంలో ఈబీఐటీడీఏ, పీఏటీ సంఖ్యలు మెరుగ్గా ఉన్నాయన్నారు. క్యాపెక్స్, మ్యాన్‌పవర్, ఆర్ అండ్ డీ, ఈఆర్ఎం పరంగా కెపాబిలిటీ, కెపాసిటీ బిల్డింగ్ లో కూడా పెట్టుబడి పెడుతున్నామని పేర్కొన్నారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి (బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించ బడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీ య ఔషధ సం స్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్‌లు (ఎఫ్డీలు) నుంచి మొత్తం వాల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉందన్నారు. నియంత్రిత పాక్షిక నియంత్రిత మార్కెట్‌లలోని 300 పైగా వినియోగదారులకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీకి ఏడు తయారీ కేంద్రాలు ఉండగా వాటిలో ఆరు భారతదేశంలో ఉన్నాయి. యూఎస్ఏలో ఒకటి ఉంది. యూఎస్ ఎఫ్డీఏ, ఈడీక్యూఎం, ఈయూ జీఎంపీ, సీవోఎఫ్ఈపీఆర్ఐఎస్, డబ్ల్యుహెచ్వో జీఎంపీ, టీజీఏ, కే ఎఫ్డీఏ, డీఈఏ, ఎంసీసీ, హలాల్ నుంచి రెగ్యులేటరీ ఆమోదాలను కలిగి ఉందని తెలిపారు.

ఎవరు గెలుస్తరంటావ్ బ్రో....?

- ఏ ఇద్దరు కలిసిన అవే ముచ్చట్లు
- వికారాబాద్ జిల్లాలో ఊపందుకున్న ప్రచారం

వికారాబాద్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల ప్రచారం జోరందుకుంది. గ్రామాల్లో పార్టీల జెండాలు, తోరణాలతో రెపరెపలాడుతున్నాయి. ఎక్కడ నలుగురు కలిసినా ఒక్కటే చర్చ నడుస్తోంది. ఏ అభ్యర్థి గెలుస్తాడు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో ముందస్తు అంచనా వేసుకుంటున్నారు. మళ్లీ అధికారం బీఆర్ఎస్‌కే దక్కుతుందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి



తాము చేసిన అభివద్ధి పనులు సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మాకే ఓట్లు వేస్తారని మళ్లీ అధికారంలోకి మేమే వస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రజలు ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌కు పట్టం కడుతారని హస్తం పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ మాటలు ప్రజలు నమ్మబోరని, 9 ఏండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలను నట్టేట ముంచిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈసారి ప్రజలు తమకే ఓటేసి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పనితీరు, బీసీ నినాదంతో బీజేపీవైపు ప్రజలు మొగ్గు చూపుతారని కాషాయ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఇలా సోషల్ మీడియాతో పాటు రచ్చబండల దగ్గర వాదించుకోవడం కామన్‌గా మారింది.

'సర్వేలన్నీ మా వైపే ఉన్నాయి. ఈ సారి విజయం మా పార్టీనే వరిస్తుంది. కాదు కాదు అదంతా తప్పుడు సమాచారం ప్రజల మద్దతు మాకే ఉంది.' అంటూ రాజకీయ పార్టీలు ప్రస్తుతం ప్రచారం చేసుకుంటున్నాయి. నెల రోజులుగా గ్రామాలు, పట్టణాల్లో ఏ ఇద్దరు కలిసినా ఎన్నికలపై చర్చింకుంటున్నారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రచారాలు ఊపందుకున్నాయి. బీఆర్ఎస్ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల పోరుకు శ్రీకారం చుట్టినప్పటి నుంచి గ్రామాల్లో ఎవరిని కలిసిన.. ఏ పార్టీ గెలుస్తుందనే చర్చే వినిపిస్తోంది. గ్రామ పంచాయతీలు, హొటళ్లు, రచ్చ కట్టలు, కూడళ్లు.. ఇలా అన్నీ రాజకీయ చర్చ వేదికలుగా మారిపోయాయి. ఏ శుభకార్యమైన నలుగురు గుమిగూడితే ఎన్నికలపైనే ముచ్చటించుకుం టున్నారు. ఆ నాయకుడు చాలా బలవంతుడని, ఫలానా వ్యక్తి రాజకీయాలు శాసిస్తాడంటూ చర్చల్లో మునిగిపోతున్నారు. జిల్లాల్లోని పరిగి, తాండూరు, వికారాబాద్, కొడంగల్ అసెంబ్లీ స్థానాలకు చాలా రివ్యూలు క్షేత్రస్థాయిలో జరుగుతున్నాయి. ఎవరికి వారే సర్వే చేశామంటే ఫలానా వ్యక్తి గెలుపు ఖాయమంటూ ధీమా వ్యక్తం చేయడం పరిపాటిగా మారింది. మరో పక్క సోషల్ మీడియాలో సైతం తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు.

సోషల్ మీడియాలో షేరింగ్‌ల లొల్లి

అధికారంలోకి మేము వస్తామంటే మేము వస్తామని సోషల్ మీడియా వేదికగా షేరింగ్‌ల లొల్లి జోరందుకుంది. గ్రామాల్లోనూ రాజకీయ పార్టీల గ్రూపులు ఏర్పాటు చేసుకుని సందేశం వచ్చిన వెంటనే మిగిలిన వారికి షేరింగ్‌లు చేయడం గ్రూపుల్లో పోస్టులు చేస్తుండటం అధికమైంది.

ముందస్తు జోస్యంతో నేతల్లో గుబులు

సోషల్ మీడియాలో వచ్చే షేరింగ్‌లు, రిజల్ట్‌ల కారణంగా నేతల్లో బెంగ పట్టుకుంది. పోలింగ్‌కు ఇంకా 20రోజులు గడువు ఉండగానే ప్రజల నాడీ ఇలా ఉందంటూ జోస్యం చెప్పేవాళ్లు ఎక్కువ అయ్యారు. ఇంతకు ముందు పోలింగ్ తర్వాత ఓటింగ్ సరళిని బట్టి ఎవ రు గెలుస్తారో ఓ అంచనా ఉండేది. ఇంకా పోలింగ్ కాకముందే ఫలానా నాయకుడి పని ఖతమంటూ ముందే చెప్పడం నేతలకు మింగుడు పడడం లేదు.

'మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి'

నవతెలంగాణ-తుర్కయంజాల్



మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కొండ్రు పురుషోత్తం కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంజాపూర్‌లో ఆయన ఆధ్వర్యంలో గురువారం మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరుకానున్నారన్నారు. మాదిగలు ఏండ్లుగా అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. తమ ఐక్యతను ప్రధాని మోడీ చాటాలన్నారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే విశ్వరూప మహాసభకు ఉపకులాలా ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చిగళ్ళ రమేష్, మల్లెల ప్రేమ్ సాయి, వద్దిగల బాబు ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఇన్‌చార్జి కొమ్ము మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అబ్దుల్లాపూర్‌మేట్ ఇన్‌చార్జి కొంగరి రవి మాదిగ, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి పంది సతీష్ మాదిగ, కో-ఇన్‌చార్జి సిద్ధాపురం శ్రీకాంత్ మాదిగ, మల్లెల రఘు, మల్లెల సాయిలు, మల్లెల రాజయ్య, కొమ్మని దర్శన్, మేతరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి

- కమిషనర్ శ్రీకాంత్

నవతెలంగాణ-తుర్కయంజాల్



18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తుర్కయంజాల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సూచించారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఓటర్ అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలరాజు, బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, మల్లేష్, అర్చన, నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ కలకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల ముచ్చట్లు

ఓటు

ప్రజాస్వామ్య పరిరక్షణకు
దోహదం చేస్తుంది ఓటు
అవినీతిపరులకు,
అసమర్థులకు
వేసావా తప్పదు నీకు చేటు
మందుకు, విందుకు,నోటుకు
ఆశపడి వేయ్యకు ఓటు
అలా వేస్తే ఐదు సంవత్సరాలు
కాలసర్పమై వేస్తుంది కాటు
ఎన్నికలు ఏవైనా
నీ ఓటును వినియోగించుకో
సమర్థులను ఎన్నుకో
ఓటర్ అంటే జోకరు కాదు
ఐదేళ్లకొక్కసారి
ట్రబుల్ షూటర్‌వని
నిరూపించుకో...
ప్రజాస్వామ్య మనుగడకు
ఉపయోగపడుతుంది ఓటు..

- డాక్టర్ మహమ్మద్ హసన్

నామినేషన్ దాఖలు చేసిన బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా-ఉప్పల్

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు సైనిక్‌పూరి చౌరస్తాలోని జ్యోతి రావుపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాధిక చౌరస్తా, ఈసీఐఎ ల్, మల్లాపూర్, నాచారం వైజయంతి సినిమా హాల్, ఎన్జీఆర్ఐ, పిస్తా హౌస్ మీదుగా నామినే షన్ వేయడానికి వెళ్తున్న బండారి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలతో, శాలువాలతో సత్కరించారు. ఆడపడుచులు మంగళహారతులతో దీవించి దారి పొడువునా స్వాగతం పలికారు. అనంతరం ఉప్పల్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం బండారి మాట్లాడుతూ.. ఉప్పల్‌లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మె ల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరే టర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఉపాధ్యక్షులు, ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ముగించారు.

అడ్వకేట్స్ మెచువల్లీ ఐడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

కుషాయిగూడ కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వకేట్స్ మెచువల్లీ ఐడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ హైదరాబాద్‌ను గురువారం ప్రారంభించారు. గతంలో బార్ అసోసియేషన్‌లోనే ఒక పక్కన దీని కార్యకలాపాలు జరిగేవి. అయితే లోపల ఇరుకుగా ఉండడంతో బార్ అసోసియేషన్ ఎదురుగా ఒక గదిని ఏర్పాటు చేసి అందులోనే కార్యకలా పాలు నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి కుషాయిగూడ జిల్లా జడ్జి బీ. ఆర్. మధుసూదన్ రావు, ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఆర్. రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ బాడీ సొసైటీ డైరెక్టర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ నామినేషన్‌కు వెళ్లిన నాయకులు

నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూ ర వజ్రేష్ యాదవ్ నామినేషన్ వేస్తున్న సందర్భం గా గురువారం వెంకటాపూర్ గ్రామ అధ్యక్షుడు చింతపంటి పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు భారీగా వెళ్లారు. ఈ సందర్భంగా పరమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. మేడ్చల్ ఎమ్మెల్యేగా తోటకూర వజ్రేస్ యాదవ్ గెలవడం ఖాయమన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వెళ్లిన వారిలో శివ, రాజు, చంటి శ్రీధర్, బాలరాజు, వంశీ, ఉపేందర్, పరమేష్, బాలరాజు, సురేష్, మల్లికార్జున్, ఉదయ్, విష్ణు, మహి, వెంకటేష్, విష్ణు, బిట్టు, శివ, బాల, వెంకటేష్, పెంటయ, సాయి, వంశీ, సుతారి అనిల్, నాగరాజు, వెంకటేష్, చంటి, శివ, వినోద్, సత్తయ్య, శివ, శ్రావణ్, శ్రవణుమార్, మహేష్, సత్తయ్య, చింటు, జంగయ్య, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు నాంది

ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థుల గెలు పునకు నాంది పలుకుతాయని ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం చిల్కానగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన మన బస్తీ.. మన బీ ఎల్ఆర్ కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమం ఎన్నో పథకాలను ప్రారంభించారని తెలిపారు. ప్రతీ బస్తీలో సీసీరోడ్లు, డ్రయినేజీ, విద్యుదీకరణ, బస్తీ దవాఖా నాల ఏర్పాటు, మన బస్తీ మన బడి లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకే గ్యారంటీ లేదని, ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఉండబోదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పల్లె నర్సింగ్ ఉన్నారు.

' ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం'

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఉప్పల్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కార్య కర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి నామి నేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల తిరగబడుతున్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రాజ్యం కావాలం టూ ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రూ.400 కోట్లతో టికెట్ కొనుక్కున్నాడని, టికెట్ కొనుక్కున్న వ్యక్తులు ప్రజలు ఎలా ఆశీర్వదిస్తారని ఆయన విమర్శించారు.

ఇబ్రహీంపట్నం రణరంగం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాళ్లదాడి
- 100 మంది వరకు ఇరు వర్గాల కార్యకర్తలకు తీవ్ర గాయాలు
- ఎల్‌బీనగర్ డీసీపీ సహా 10 మంది పోలీసులకు గాయాలు
- ఎమ్మెల్యే గన్‌మెన్‌కు రాళ్ల దెబ్బలు
- ఊహించని పరిణామాలతో పోలీసులు ఉక్కిరిబిక్కిరి
- ఇరు పార్టీల ర్యాలీలు ఎదురు పటడంలో ఉద్రిక్తత
- పలు దఫాలుగా లాఠీలు ఝూళిపించిన పోలీసులు
- ప్రచార రథాలను దిగి పోయిన ఇరు పార్టీల అభ్యర్థులు
- పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసం
- ప్రయాణికులకు తప్పని రాళ్ల దెబ్బలు
- గాయాలైన వారిని ఆస్పత్రులకు తరలింపు
- పోలీసు సిబ్బందిని పరామర్శించిన రాచకొండ సీపీ





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నామినేషన్ల ర్యాలీలు రణ రంగమైంది. యుద్ధ వాతావరణం తలపించింది. ఇరువర్గాల నుంచి రాళ్ల వర్షం కురిసింది. రాళ్లదాటికి వందల మంది వరకు గాయాల పాలయ్యారు. పది మంది పోలీసులు గాయపడ్డారు. పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఊహించని రాళ్ల వర్షంతో పోలీసులు అవాక్కయ్యారు. ఇరువర్గాలను శాంతింపజేసేందుకు చేసిన ప్రయత్నం పోలీసులకు సాధ్యం పడలేదు. దాంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పోలీసులు తమ లాఠీలకు పని చెప్పారు. ఈ క్రమంలో ఎదురెదురుగా వస్తున్న ఇరు పార్టీల అభ్యర్థులు తమ వాహనాలను దిగి వెళ్లిపోయారు. అయినా పరిస్థితి అదుపులోకి రాలేదు. పలు దఫాలుగా పోలీసులు ఇరు వర్గాలపై లాఠీలు ఝులిపించి చెదరగొట్టారు. అయినా కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. గంట సేపు రాళ్ల వర్షం కురుస్తూనే ఉంది. సుమారు వందమంది వరకు ఇరు వర్గాల కార్యకర్తలు గాయాలపాలయ్యారు. వారందరినీ ఆస్పత్రులకు తరలించారు. రాచకొండ పోలీసు అడిషనల్ కమిషనర్ దగ్గరుండి పరిస్థితి చక్కదిద్దారు. గాయాలపాలైన పోలీసులను రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్ పరామర్శించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా మల్ రెడ్డి రంగారెడ్డి పోటీలో ఉన్నారు. ఇద్దరు అభ్యర్థులు ఒకేరోజు.. ఒకేసారి నామినేషన్ వేసేందుకు తమ అనుచరులతో ప్లాన్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కార్యకర్తలతో తరలివచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి భారీ స్థాయిలో శాస్త్రా గార్డెన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ నిర్వహిస్తున్నారు. ఇదే తరుణంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వస్తున్నారు. దాంతో ఎటు చూసినా రెండు కిలో మీటర్ల మేరకు నాగార్జున సాగర్ రహదారి స్థంభించింది. ఇరు పార్టీల ర్యాలీలు తారసపడిన వెంటనే బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాల హోరెత్తించారు. ఇరువురూ రెచ్చిపోయారు. ఒకరిపై ఒకరు రాళ్లదాడి చేసుకున్నారు. క్షణాల్లోనే ఆ ప్రాంతం రణరంగంగా మారింది.

దఫదఫాలుగా లాఠీ ఛార్జి

ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు



లాఠీఛార్జీ చేశారు. ఇండ్ల మధ్యకు పారిపోయిన కార్యకర్తలు మళ్లీమళ్లీ రాళ్లు రువ్వుకున్నారు. దాంతో పోలీసులు దఫదఫాలుగా లాఠీలకు పని చెప్పారు. ప్రత్యేక పోలీసు బలగాలను తెప్పించారు. సుమారు రెండు గంటల సేపు యుద్ధ వాతావరణం నెలకొంది. డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులకు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నామినేషన్ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకేసారి భారీ ర్యాలీలకు అనుమతించడం వల్లనే ఈ పరిస్థితికి దారితీసింది.

100 మంది వరకు గాయాలు..

ర్యాలీగా వెళ్తున్న సమయంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడికి దిగారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ జెండా కర్రలతో కాంగ్రెస్ నేతలపై, కాంగ్రెస్ జెండాల కర్రలతో బీఆర్ఎస్ నేతలపై విసురుకున్నారు. ఈ దాడిలో ఇరు పార్టీలకు చెందిన సుమారు 100 మంది తీవ్రంగా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి వాహనం అద్దాలు ధ్వంసమయ్యాయి. బీఅర్ఎస్ ప్రచార రథాలు సైతం పూర్తిగా ధ్వంసమైంది. వెంటనే మల్‌రెడ్డి రంగారెడ్డి వాహనం దిగి నామినేషన్ కోసం ఆర్వో (రిటర్నింగ్ కార్యాలయం) వెళ్లిపోయారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సైతం తమ వాహనాన్ని దిగి ఎన్నికల కార్యాలయంలో తలదాచుకున్నారు. అప్రమత్తమైన పోలీసులు ఇరు పార్టీ వర్గాల కార్యకర్తలపై లాఠీచార్జీ చేసి పరిస్థితి అదుపు చేసేందుకు యత్నించారు.

గాయాల పాలైన బాధితులు

ఇరు వర్గాల దాడిలో బీఆర్ఎస్‌కి చెందిన పాండు మల్కీజ్‌గూడ, బాబు గడ్డమల్లయ్యగూడ, గోవర్ధన్ మల్కీజ్‌గుడ, లింగం దండుమైలారం, నేనావత్ నాగు అబ్దుల్లాపూర్మెట్, ధనుంజయ్ గౌడ్ అబ్దుల్లాపూర్మెట్, కృష్ణ మల్కేజ్‌గూడ, చందర్ తుర్కగూడ, శివకుమార్ పోల్కంపల్లి, నర్సింహ రాయపోల్, నరేష్ శేరిగూడ, యాదిరెడ్డి చేరిగూడ, ప్రకాష్ కప్పాడు, వంశీధర్ శేరిగూడ, మహేందర్ రెడ్డి వెలిమినేడు, సాయి నానక్‌నగర్‌తో పాటు తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకురాలు హరిత ధన్‌రాజుకు సైతం తలకు బలమైన గాయమైంది. ఎల్‌బీనగర్ డీసీపీ శ్రీబాల చేతికి గాయమైంది. అదే విధంగా హర్షవర్ధన్, మహేష్, సిహెచ్ ప్రశాంత్, బూడిద రాజు అనే పోలీసు కానిస్టేబుళ్లు, ఎమ్మెల్యే గన్మెన్ ప్రకాష్‌కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. తలలు పగలడంతో వారందరికీ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ పరామర్శ

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నామినేషన్ల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో జరిగిన రాళ్లదాడిలో ఎల్బీనగర్ డీసీపీ శ్రీబాలతో పాటు తీవ్ర గాయాలపాలైన పోలీసులు ఆయా ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహన్ వారిని పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. వారి త్యాగాన్ని అభినందించారు.









